## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.23-02-2021.**

**పోలీస్ సిబ్బందికి & పై స్థాయి అధికారులకు కోవిడ్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ...."కలెక్టర్ ఎ.ఎమ్.డి. ఇంతియాజ్, ఐ.ఏ.ఎస్., & పోలీస్ కమీషనర్ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గార్లు"....**

దేశం మొత్తం ది.23.03.2020వ తేదీ నుండి లాక్‌డౌన్ ప్రకటించినప్పటి నుండి విజయవాడ నగరంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది మరియు అధికారులు అహర్నిశలు విధి నిర్వహణలో పాటుపడుతూ ప్రజల యొక్క సంక్షేమము కొరకు, వారి కుటుంబాలకు కూడ దూరంగా ఉంటూ ఉద్యోగ నిర్వహణలో నిమగ్నమై, విజయవాడ నగరంలో కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా నిరోధించి ఫ్రంట్ లైన్ వారియర్స్‌గా సేవలను అందించడం జరిగింది.

ఈ క్రమంలో వాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా విజయవాడ పోలీస్ కమీషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు నుండి పై స్థాయి అధికారుల వరకు కోవిడ్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ది.23.02.2021వ తేదీన విజయవాడ సిటీ పోలీస్ ఆర్మ్‌డ్ గ్రౌండ్స్ నందు ప్రారంభిచగా, ఈ కార్యక్రమానికి కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ ఎ.ఎమ్.డి.ఇంతియాజ్, ఐ.ఏ.ఎస్., & విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గార్లు ముఖ్య అతిధులుగా విచ్చేసి ప్రారంభించడం జరిగింది.

ఈ సదర్భంగా కలెక్టర్ గారు & పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ...కోవిడ్‌ను నిరోధించడంలో ఫ్రంట్ లైన్ వారియర్స్‌గా నిలిచి విధులు నిర్వహించిన రెవిన్యూ, పోలీస్, డాక్టర్‌లు, పారిశుద్ధి కార్మికులకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఇప్పటి వరకు మొదటిదశలో జిల్లాలో 36 వేల మందికి పైగా కోవిడ్ వ్యాక్సిన్ ఇవ్వడం జరిగిందని, చాలా సూక్ష్మ సంఖ్యలో మనకు ఎ.ఇ.ఎఫ్.ఐ. కేసులు నమోదు కావడం జరిగిందని, స్థానిక సంస్థల ఎన్నికల కారణంగా పోలీసు సిబ్బందికి ఈ రోజు నుండి సిటీ ఆర్మ్‌డ్ గ్రౌండ్స్ నందు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, పోలీస్ సిబ్బంది 400 మందికి కోవిడ్ సోకిందని, వారిలో ఇద్దరు కోవిడ్ కారణంగా మృతి చెందడం జరిగిందని, కావున సిబ్బంది ప్రతి ఒక్కరూ తప్పకుండా ఎటువంటి అపోహలకు పోకుండా నిర్భయంగా వ్యాక్సిన్ వేసుకోవాలని, వ్యాక్సిన్ తీసుకోవడం వలన ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ రావని, వ్యాక్సిన్ పొందవలసిన పోలీస్ సిబ్బంది పూర్తి వివరాలను సంబంధిత వెబ్‌సైట్‌లో పొందుపరచడం జరిగిందని, వ్యాక్సినేషన్ కార్యక్రమం ఈ రోజు నుండి 10 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని, కావున పోలీస్ సిబ్బంది మరియు పై స్థాయి అధికారుల వరకు ప్రతి ఒక్కరూ తప్పకుండా ఈ వైరస్‌ను పారద్రోలడానికి కోవిడ్ వాక్సిన్ తీసుకోవటం చాలా అవసరం అన్నారు.

ఈ కార్యక్రమంలో లా & ఆర్డర్-2 డి.సి.పి. శ్రీ విక్రాంత్ పాటిల్, ఐ.పి.ఎస్., లా & ఆర్డర్-1 డి.సి.పి. శ్రీ వి.హర్షవర్ధనరాజు, అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి మేరీ ప్రశాంతి, సి.ఎస్.డబ్ల్యూ. డి.సి.పి. శ్రీ ఎ.బి.టి.ఎస్.ఉదయ రాణి, డి.ఎమ్ & హెచ్.ఒ. అధికారులు మరియు ఏ.డి.సి.పి.లు, ఏ.సి.పి.లు ఇన్‌స్పెక్టర్‌లు, ఎస్.లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

-- xx --